# బ్రాహ్మణ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆర్థిక సహాయము చేయు పథకానికి సంబంధించిన మార్గదర్శకాలు

**లక్ష్యం:** బ్రాహ్మణ యువతీ, యువకులకు స్వయం ఉపాధి నిమిత్తమై ఆర్థిక సహాయం చేయుట.

**అర్హతలు: సబ్సిడీ మొత్తము, అర్హులను గుర్తించు ప్రక్రియ, సబ్సిడీ వితరణ**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పథకానికి సంబంధించిన అర్హతా ప్రమాణాలను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో అమలు పరుస్తున్న ఇదేరకమైన పథకానికి నిర్దేశించిన అర్హతా ప్రమాణాల ప్రాతిపదికగా నిర్ణయించనైనది.

ప్రభుత్వ లేఖ సంఖ్య(118/క్యాబినెట్/ఏ2/2018, తేదీ:18-07-2018)లో పేర్కొన్న ఆదేశాల ప్రకారం ప్రభుత్వం పై శాఖలో సదరు పథకం అమలుకు సంబంధించి జారీ చేసిన జీవోలు బ్రాహ్మణ పరిషత్తు అమలు చేయు ఈ పథకానికి వర్తింపబడును.

i) జీ.ఓ.ఎం.ఎస్.నెం.13 బిసి (బి) సంక్షేమ శాఖ, తేదీ.20-01-2015.

ii) జీ.ఓ.ఆర్.టి.నెం.50 బిసి (బి) సంక్షేమ శాఖ, తేదీ 09-03-2018.

**ప్రధానాంశాలు**

**1) సబ్సిడీ మొత్తం**

a) జీ.ఓ.ఆర్.టి.నెం.50 బిసి (బి) సంక్షేమ శాఖ, తేదీ 09-03-2018 మరియు లేఖ సంఖ్య. 118 /ఏ2/2018, తేదీ 18/07/2018 ప్రకారము బ్రాహ్మణ పరిషత్తు ఇచ్చు సబ్సిడీ మొత్తము ఈ క్రింది విధంగా నిర్ణయింపబడుతుంది.

| వ్యయం | పరిషత్తు ఇచ్చు సబ్సిడీ | బ్యాంకు ఋణము/ ఇతరులు |
|---|---|---|
| ఒక లక్ష లేదా అంతకన్నా తక్కువ వ్యయంలో స్థాపించే యూనిట్లకి | 80% | యూనిట్ స్థాపనకు అవసరమయ్యే మొత్తములో |

| | | |
|---|---|---|
| 1.01 లక్షల నుండి 2.00 లక్షల వ్యయంలో స్థాపించే యూనిట్లకి | 70% | సబ్సిడీ పోగా మిగతా మొత్తమును దరఖాస్తుదారుడు స్వయంగానైనా లేదా బ్యాంకు ఋణము ద్వారా నైనను సమకూర్చుకొనవలెను. |
| 2.01 లక్షల నుండి 12.00 లక్షల వ్యయంలో స్థాపించే యూనిట్లకి | 60% (గరిష్ఠంగా 5 లక్షలకు మించని విధంగా) | |

b) బ్రాహ్మణ సమాజంలోని నిరుపేద వర్గాలకి ఆర్థికంగా చేయూత నివ్వడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యము. పథకం ద్వారా గరిష్ఠ సంఖ్యలో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చేయుటకై తక్కువ యూనిట్ వ్యయంలో ప్రారంభించు యూనిట్లకి ప్రాధాన్యత ఇవ్వబడును.

## 2) లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ:

బ్రాహ్మణ పరిషత్తు అడ్మినిస్ట్రేటర్ మెంబర్ కన్వీనర్ గా మరియు సంబంధిత శాఖలలో సర్వీసులో ఉన్న అధికారులతో కమిటీ ఏర్పడి, ప్రతీ దరఖాస్తును పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేస్తుంది. యూనిట్ వ్యయానికి సంబంధించిన సహేతుకతను కమిటీ నిర్ణయిస్తుంది.

## 3)లబ్ధిదారుల అర్హతా ప్రమాణాలు:

a) ఈ పథకము పైన చెప్పినట్లుగా పేద బ్రాహ్మణ కుటుంబాలకు వర్తింపచేయబడుతుంది. పేద బ్రాహ్మణ కుటుంబాలు అనగా పట్టణ ప్రాంతంలో రెండు లక్షలకు మించని కుటుంబ వార్షిక ఆదాయం మరియు గ్రామీణ ప్రాంతంలో ఒక లక్ష యాభై వేలకు మించని కుటుంబ వార్షిక ఆదాయం కల్గినవారిని పేద కుటుంబాలుగా పరిగణిస్తారు.

b) కుటుంబ వార్షిక ఆదాయానికి సంబంధించి దరఖాస్తుదారుడు ఆహార భద్రత కార్డును మరియు మీ సేవ నుండి పొందిన ఆదాయ ధృవపత్రమును సమర్పించవలెను.

c) ఈ పథకం కింద 21 నుండి 55 సం||ల వయస్సు కల్గిన వ్యక్తులు దరఖాస్తు చేసుకొనవచ్చును. అయితే వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలకు చెందిన

యూనిట్ స్థాపనకు సంబంధించి దరఖాస్తుదారుల వయస్సు 60 సం|| ల వరకు సడలింపబడుతుంది.

d) దరఖాస్తుదారుడు కులం, ఆదాయం మరియు స్వస్థలం, నివాసానికి సంబంధించిన ధృవపత్రములను సమర్పించవలసి ఉంటుంది.

e) ఉద్యోగులు మరియు విద్యార్థులు ఈ పథకం క్రింద ఆర్థిక సహాయం పొందుటకు అర్హులు కారు.

వ్యవసాయము, పరిశ్రమలు మరియు చిన్నవ్యాపారాలు, సేవా రంగము మరియు రవాణా రంగపు యూనిట్లకు ఈ పథకం క్రింద ఆర్థిక సహాయం చేయబడుతుంది.

f) ఇతర ప్రభుత్వ సంక్షేమ శాఖలలో మాదిరిగానే ఈ పథకం క్రింద కొత్తవి మరియు లఘు పరిశ్రమలకు (మైక్రో ఇంటర్ప్రైజస్) /యూనిట్లకు ఆర్థిక సహాయం చేయబడుతుంది.

g) దరఖాస్తుదారులు ప్రాజెక్టు రిపోర్టును విపులంగా రాసి సమర్పించవలెను. అందులో యూనిట్ స్థాపన నిమిత్తమై సబ్సిడీ మొత్తమును ఖర్చు చేయు వివరాలను పొందుపరచవలెను. దరఖాస్తుదారుడి యొక్క నేపథ్యం, అనుభవము, యూనిట్ స్థాపన వలన కలిగే లాభము, పొందే ఆదాయము, యూనిట్ ని లాభదాయకంగా నడిపించడానికి అవసరమైన ప్రణాళిక లాంటివి అందులో పొందుపరచవలెను.

h) లబ్దిదారులకి వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలోకి సబ్సిడీ మొత్తము బదిలీ చేయబడుతుంది.

**4) ఎవరికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది?**

i. ఉన్నత విద్యార్హత మరియు యూనిట్ స్థాపనకు అవసరమైన విద్యార్హతను, నైపుణ్యాన్ని కలిగి ఉన్న వారికి ప్రాధాన్యమివ్వబడును.

ii. ప్రభుత్వం లేదా సంక్షేమ సంస్థల ద్వారా నిర్వహింపబడు కౌశల్యాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని, శిక్షణ పొంది నైపుణ్యాన్ని సంపాదించిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

iii. మొట్టమొదటి సారిగా ఆర్థిక సహాయం పొందుటకు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

5) మొత్తం లబ్దిదారులలో జిల్లా స్థాయిలో మహిళా లబ్ధిదారుల సంఖ్య 33.3% కి తగ్గకుండా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది.

6) ఆహార భద్రత కార్డులో పేర్కొనబడిన కుటుంబంలోని ఒక్క వ్యక్తికి మాత్రమే ఆర్థిక సహాయం అందించబడుతుంది.

7) దరఖాస్తుదారుడు ఈ క్రింది దస్తావేజులను (ప్రతీదీ 250 kb సైజుతో పిడిఎఫ్ ఫార్మాట్ లో) దరఖాస్తుతోపాటు సమర్పించవలసి ఉంటుంది.

దరఖాస్తుదారుని ఫోటో (జెపిజి ఫార్మాట్)
స్థాపించబోవు యూనిట్ ఫోటో (జెపిజి ఫార్మాట్)
మీ సేవ నుండి కుల ధృవీకరణ పత్రము
మీ సేవ నుండి ఆదాయ ధృవీకరణ పత్రము
విద్యార్హత ప్రమాణ పత్రము/ బోనఫైడ్ సర్టిఫికేట్
దరఖాస్తుదారుని ఆధార్ కార్డు
ప్రాజెక్ట్ రిపోర్టు

**<u>దరఖాస్తు ఎలా చేసుకోవాలి?</u>**

www.brahminparishad.telangana.gov.in వెబ్‌సైట్ ను సందర్శించండి.

లబ్ధిదారులను ఎంపిక కమిటీ ఈ క్రింది అంశాలను పరిగణనలోకి తీసుకొని అర్హులుగా నిర్ధారిస్తుంది

- ప్రతిపాదిత వ్యాపారం లేదా పరిశ్రమకు సంబంధిచి దరఖాస్తుదారునికి వున్న అవగహన, నైపుణ్యం మరియు ఆ వ్యాపారం లేదా పరిశ్రమకు స్థాపించబోయే ప్రాంతములో దాని యొక్క లాభాలాభ పరిస్థితిని అంచనా వేయడం.
- తదుపరి క్షేత్ర పరిశీలన చేసి, లబ్ధిదారులు సమర్పించిన సమాచారం యొక్క సత్యా సత్యాలను నిర్ధారించి, పరిషత్తు కార్యనిర్వాహక కమిటీ ఆమోదం తీసుకొని సబ్సిడీ మొత్తం సదరు లబ్ధిదారుని బ్యాంక్ ఖాతాలోకి బదిలీ చేయడం జరుగుతుంది.
- దరఖాస్తుదారులు తాము తలపెట్టిన వ్యాపారం లేదా పరిశ్రమను ఎంపిక కమిటీ ముందు వివరించవలెను. ప్రతిపాదిత యూనిట్ కి సంబంధించి దరఖాస్తుదారునికి గల పరిజ్ఞానాన్ని ఎంపిక సమయంలో కమిటీ పరిగణలోకి తీసుకొంటుంది.
- తలపెట్టిన పరిశ్రమ లేదా వ్యాపారంలో ఏదైనా మార్పు కోరుకొంటే అది కమిటీ మౌఖిక ఇంటర్వ్యూ సమయంలో తెలపవలెను. తదనంతరం వ్యాపారం మరియు పరిశ్రమను మార్చుకోడానికి వీలుండదు.
- దరఖాస్తుదారులు సాధ్యమైనంత వరకు ఆదాయ, కుల ధృవీకరణ పత్రములు, ఆధార్ కార్డు, మరియు దరఖాస్తులో పేర్కొన్న చిరునామా తేడా లేకుండా ఒక్కటిగా ఉండునట్లు చూసుకోవలెను. తేడా ఉన్నచో ఆ తేడాకు సంబంధించి సహేతుకమైన వివరణ ఇవ్వవలెను, లేదా దానిని సవరించుకొని సరి అయిన ధృవ పత్రములను సమర్పించవలెను.
- ముఖ్యంగా దరఖాస్తుదారులు గుర్తుంచుకొనవలసినది ఏమనగా ఇది స్వయం ఉపాధి కొరకై పేద బ్రాహ్మణులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయ పథకం. దీనిని ఆర్థికంగా స్థిరపడిన బ్రాహ్మణ కుటుంబాలు మరొక ఆదాయ మార్గమును ఏర్పర్చుకొనుటకు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయముగా పరిగణించరాదు.

**<u>టాక్సీ కొరకు:</u>** టాక్సీలకు సంబంధించి సబ్సిడీ వీరికి మాత్రమే ఇవ్వబడుతుంది;

దరఖాస్తుదారుడు/ దరఖాస్తుదారురాలు డ్రైవింగ్ రంగంలో కనీసం 5 నుండి 10 సంవత్సరాల అనుభవం ప్రొఫెషనల్ డ్రైవర్ గా కలిగి ఉండి దీనికి సంబంధించిన అనుభవ ధృవీకరణ పత్రాన్ని సమర్పించవలెను.

దీనికి సంబంధించి బ్యాడ్జ్ నంబర్‌తో కూడిన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.

**<u>మెడికల్ స్టోర్ కోసం:</u>** డైరెక్టర్ జనరల్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ వారి లేఖ సంఖ్య Lr.Rc. No.3141/JD/MISC/2023, తేదీ:07-11-2023 ద్వారా ఈ క్రింద తెలుపబడిన సూచనల ప్రకారం అర్హులయిన వారికీ మాత్రమే సబ్సిడీ ఇవ్వబడుతుంది;

1) దరఖాస్తుదారు తప్పనిసరిగా రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ (Registered pharmacist) అయి ఉండాలి మరియు దరఖాస్తుదారు / దరఖాస్తురాలు వారి పేరుతో తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్‌లో రిజిస్టర్ అయి ఉండాలి.

2) తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్‌తో నెలకొల్పబడు మెడికల్ స్టోర్‌ను నమోదు చేసుకోవాలి. నమోదుకు సంబంధించిన వివరాలు తెలుసుకొనుటకు, తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ వారిని సంప్రదించవచ్చును.